# ఆనందార్ణవ వృత్తములు

## జెజ్జాల కృష్ణ మోహన రావు

నిలువు వరుసలు -

1. క్రమసంఖ్య,
2. గణములు,
3. ఆఱు, ఎనిమిది మాత్రల విఱుపు
4. వృత్తపు పేరు,
5. అక్షర సంఖ్య, ఛందము పేరు, ఛందస్సు సంఖ్య

లాక్షణిక గ్రంథములలో నున్న వృత్తములు ఎఱ్ఱని రంగుతో చూపబడినవి.

మిగిలినవి నేను కల్పించిన వృత్తములు.

లగారంభమై ఎదురు నడకతో నుండు గణములు కూడ ఎఱ్ఱని రంగుతో చూపబడినవి.

వృత్తపు ద్వితీయార్ధములో రెండు చతుర్మాత్రలకు బదులు ఒక అష్ట మాత్ర ఉన్నప్పుడు, అది అధోరేఖతో చూపబడినది.

గురువు - U, లఘువు - I

| | | | | | |
|---|---|---|---|---|---|
| 01. మ/మ/గ | UUU | UU | UU | శిప్రా | 7 ఉష్ణిక్కు 1 |
| 02. భ/మ/గగ | UIIU | UU | UU | ఆఁకలి | 8 అనుష్టుప్పు 7 |
| 03. త/య/గగ | UUII | UU | UU | శృంగి | 8 అనుష్టుప్పు 13 |
| 04. మ/స/గగ | UUU | IIU | UU | రత్నాలి | 8 అనుష్టుప్పు 25 |
| 05. మ/జ/గగ | UUU | IUI | UU | శూలి | 8 అనుష్టుప్పు 41 |
| 06. మ/భ/గగ | UUU | UII | UU | ప్రతీసీరా | 8 అనుష్టుప్పు 49 |
| 07. మ/ర/లగ | UUU | UIUIU | | క్షమా | 8 అనుష్టుప్పు 81 |
| 08. మ/త/లగ | UUU | UU | IIU | పుష్ప | 8 అనుష్టుప్పు 97 |
| 09.న/య/మ | IIIIU | UU | UU | మాయాసారీ | 9 బృహతి 16 |
| 10. స/స/మ | IIUII | UU | UU | ఉదరశ్రి | 9 బృహతి 28 |
| 11. జ/స/మ | IUIII | UU | UU | కామారామ | 9 బృహతి 30 |
| 12. భ/స/మ | UIIII | UU | UU | కర్మిష్ఠా | 9 బృహతి 31 |
| 13. స/భ/మ | IIUU | IIU | UU | కలహా | 9 బృహతి 52 |
| 14. జ/భ/మ | IUIU | IIU | UU | సుమాలినీ | 9 బృహతి 54 |
| 15. స/ర/య | IIUU | IUI | UU | తుషార | 9 బృహతి 84 |
| 16. జ/ర/య | IUIU | IUI | UU | కళాధర | 9 బృహతి 86 |
| 17. భ/ర/య | UIIU | IUI | UU | సుందర | 9 బృహతి 87 |
| 18. త/స/య | UUII | IUI | UU | భూత | 9 బృహతి 93 |
| 19. స/త/య | IIUU | UII | UU | సంబుద్ధి | 9 బృహతి 100 |
| 20. భ/త/య | UIIU | UII | UU | శంభరధారీ | 9 బృహతి 103 |
| 21. త/జ/య | UUII | UII | UU | నాయికా | 9 బృహతి 109 |
| 22. మ/న/య | UUU | IIII | UU | మకరలతా | 9 బృహతి 121 |
| 23. స/త/ర | IIUU | UIUIU | | నిభాలితా | 9 బృహతి 164 |
| 24. భ/త/ర | UIIU | UIUIU | | తూర్య | 9 బృహతి 167 |
| 25. త/జ/ర | UUII | UIUIU | | రవోన్ముఖీ | 9 బృహతి 173 |
| 26. మ/స/స | UUU | IIU | IIU | మాయావి | 9 బృహతి 217 |
| 27. స/మ/భ | IIUU | UU | UII | ఆకార | 9 బృహతి 388 |
| 28. జ/మ/భ | IUIU | UU | UII | పయోజ | 9 బృహతి 390 |
| 29. భ/మ/భ | UIIU | UU | UII | నీలాస్య | 9 బృహతి 391 |
| 30. త/య/భ | UUII | UU | UII | ఆశాగీతి | 9 బృహతి 397 |
| 31. మ/స/భ | UUU | IIU | UII | వందారు | 9 బృహతి 409 |
| 32. మ/భ/భ | UUU | UII | UII | ఖర్పర | 9 బృహతి 433 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 33. స/న/య/గ | IIUII | IIU | UU | అసుర | 10 పంక్తి 124 |
| 34. జ/న/య/గ | IUIII | IIU | UU | ప్రపంచ | 10 పంక్తి 126 |
| 35. స/న/ర/గ | IIUII | IUI | UU | బిసప్రసూన | 10 పంక్తి 188 |
| 36. న/య/స/గ | IIIIU | UII | UU | నరగా | 10 పంక్తి 208 |
| 37. స/స/స/గ | IIUII | UII | UU | ఉదితం | 10 పంక్తి 220 |
| 38. జ/స/స/గ | IUIII | UII | UU | పలాశ | 10 పంక్తి 222 |
| 39. భ/స/స/గ | UIIII | UII | UU | శర్వరి | 10 పంక్తి 223 |
| 40. స/భ/స/గ | IIUU | IIII | UU | బలధారీ | 10 పంక్తి 244 |
| 41. న/య/జ/గ | IIIIU | UIUIU | | పాలచుక్క | 10 పంక్తి 336 |
| 42. స/స/జ/గ | IIUII | UIUIU | | సహజా | 10 పంక్తి 348 |
| 43. న/య/భ/గ | IIIIU | UU | IIU | ఫలినీ | 10 పంక్తి 400 |
| 44. భ/త/న/గ | UIIU | UII | IIU | మృగచపలా | 10 పంక్తి 487 |
| 45. స/స/త/ల | IIUII | UU | UII | ఉద్యాన | 10 పంక్తి 796 |
| 46. త/న/త/ల | UUII | IIU | UII | సిత | 10 పంక్తి 829 |
| 47. భ/ర/జ/ల | UIIU | IUI | UII | స్నేహ | 10 పంక్తి 855 |
| 48. త/స/జ/ల | UUII | IUI | UII | సుశీలా | 10 పంక్తి 861 |
| 49. స/త/జ/ల | IIUU | UII | UII | తారిణి | 10 పంక్తి 868 |
| 50. జ/త/జ/ల | IUIU | UII | UII | ఛాయ | 10 పంక్తి 870 |
| 51. భ/త/జ/ల | UIIU | UII | UII | భావుక | 10 పంక్తి 871 |
| 52. త/జ/జ/ల | UUII | UII | UII | మృణ్మాల | 10 పంక్తి 877 |
| 53. మ/న/జ/ల | UUU | IIII | UII | హసన | 10 పంక్తి 889 |
| 54. త/స/భ/ల | UUII | IUUIII | | తర్ష | 10 పంక్తి 925 |
| 55. మ/భ/న/ల | UUU | UII | IIII | ధ్వాంత | 10 పంక్తి 1009 |
| 56. భ/న/న/గగ | UIIII | IIII | UU | రసమయ | 11 త్రిష్టుప్పు 511 |
| 57. న/న/ర/లగ | IIIIII | UIUIU | | భద్రికా | 11 త్రిష్టుప్పు 704 |
| 58. జ/న/జ/లగ | IUIII | IIU | IIU | భవ | 11 త్రిష్టుప్పు 894 |
| 59. న/జ/భ/లగ | IIIIU | IUI | IIU | సుమ | 11 త్రిష్టుప్పు 944 |
| 60. స/న/భ/లగ | IIUII | IUI | IIU | సరాగ | 11 త్రిష్టుప్పు 956 |
| 61. జ/స/న/లగ | IUIII | UII | IIU | మధు | 11 త్రిష్టుప్పు 990 |
| 62. త/న/న/లగ | UUII | IIII | IIU | అభిహితా | 11 త్రిష్టుప్పు 1021 |
| 63. స/న/య/లల | IIUII | IIU | UII | ఖచర | 11 త్రిష్టుప్పు 1660 |
| 64. భ/న/య/లల | UIIII | IIU | UII | కాంచన | 11 త్రిష్టుప్పు 1663 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 65. స/న/ర/లల | IIUII | IUI | UII | విశాఖ | 11 త్రిష్టుప్పు 1724 |
| 66. జ/న/ర/లల | IUIII | IUI | UII | హరీంద్ర | 11 త్రిష్టుప్పు 1726 |
| 67. భ/న/ర/లల | UIIII | IUI | UII | సితార | 11 త్రిష్టుప్పు 1727 |
| 68. స/స/స/లల | IIUII | UII | UII | మకరాంక | 11 త్రిష్టుప్పు 1756 |
| 69. స/భ/స/లల | IIUU | IIII | UII | మరుమల్లె | 11 త్రిష్టుప్పు 1780 |
| 70. జ/న/త/లల | IUIII | IUUIII | | విలాసినీ | 11 త్రిష్టుప్పు 1854 |
| 71. స/భ/జ/లల | IIUU | IIIUIII | | వలపుదీపము | 11 త్రిష్టుప్పు 1908 |
| 72. త/న/భ/లల | UUII | IIU | IIII | శబల | 11 త్రిష్టుప్పు 1981 |
| 73. జ/న/న/భ | IUIII | IIII | UII | సుశీల | 12 జగతి 3582 |
| 74. జ/న/జ/న | IUIII | IIU | IIII | పతంగ | 12 జగతి 3966 |
| 75. జ/న/భ/న | IUIII | IUI | IIII | విశేష | 12 జగతి 4030 |
| 76. స/భ/న/న | IIUU | IIII | IIII | వికసిత | 12 జగతి 4084 |
| 77. జ/భ/న/న | IUIU | IIII | IIII | అనుపమ | 12 జగతి 4086 |
| 78. న/న/న/న/లల | IIIIII | IIII | IIII | అకహరి | 14 శక్వరి 16384 |

వృత్తముల నామాంతరములు -

01. శిప్రా - గాంధర్వీ, శీర్షరూపక
10. ఉదరశ్రి - తార
12. కర్మిష్ఠా - కర్పూర
13. కలహ - ద్యుతి
19. సంబుద్ధి - సత్య
20. శంభరధారీ- ప్రియరాగము
23. నిభాలితా - నీలిమ
25. రవోన్ముఖీ - నాక
31. వందారు - కరుణ
37. ఉదితం - మేఘవితాన, వితాన
39. శర్వరి - మాధురి
40. బలధారీ - నెలఁత
42. సహజా - ఏకరూప
43. ఫలినీ - అర్చన
44. మృగచపలా - సోమలతా , సురదయితా
57. భద్రికా - అపరవక్త్ర, ప్రసభ, సముద్రికా
62. అభిహితా - భరణి, ముఖచపలా
76. వికసిత - ఇరులు

01. శిప్రా (గాంధర్వీ, శీర్షరూపక) - మ/మ/గ UUU – UU UU 7 ఉష్ణిక్కు 1

చింతల్ నా - జీవమ్మయ్యేన్
భ్రాంతుల్ నా - భారమ్మయ్యేన్
కాంతుల్గా - కార్జీకట్లే
అంతమ్మో - ఆ దైవమ్మే

గాంధర్వీ - గానమ్మందున్
స్పందించన్ - జక్కంగా రా
విందుల్గా - పీయూషమ్మే
అందున్గా - నానందమ్మే

02. ఆఁకలి - భ/మ/గగ UIIU - UU UU 8 అనుష్టుప్పు 7

ఆఁకలిలో - నాహారమ్మే
యీ కలిలో - హృద్గీతమ్మే
రూకలతో - రూపుల్ మాఱున్
చీఁకటిలోఁ - జేతుల్ మాఱున్

దేహములో - దేహమ్మై నే
నూహలలో - నూహన్ గానా
మోహములో - మోదమ్మై యా
వాహినిలో - వారిన్ గానా

03. శృంగి - త/య/గగ UUII – UU UU 8 అనుష్టుప్పు 13

తారా యొక - దారిన్ జూపన్
రారమ్మిట - రాత్రిన్ వెళ్లై
చేరన్ వలె - శీఘ్రమ్మై నే
నా రంగుల - యాశా శృంగిన్

ఆకాశపు - హద్దుల్ నీవే
రాకాశశి - రంగుల్ నీవే
ఈ కాశికి - నీశుం డీవే
యేకాకికి - నెల్లన్ నీవే

04. రత్నాలి - మ/స/గగ UUU – IIU UU 8 అనుష్టుప్పు 25

ఎవ్వాఁడే - యితఁ డెవ్వాఁడే
నవ్వించెన్ - నను నవ్వించెన్
కవ్వించెన్ - గడు గవ్వించెన్
పువ్వై నా - మొగమున్ దాఁకెన్

జోజో నా - సుమమా లాలీ
రాజా నా - రమణా లాలీ
జోజో నా - శుభమా లాలీ
నా జీవా-ర్ణవ రత్నాలీ

05. శూలి - మ/జ/గగ UUU – IUI UU 8 అనుష్టుప్పు 41

ఆనంద - మ్మయెన్గ నంద
మ్మానంద - మ్మయెన్గ చంద
మ్మానంద - మ్మయెన్గ బంధ
మ్మానంద - మ్మయెన్గ నెల్లన్

కాలీ ని-ష్కళంకరూపా
మాలీ ని-ర్మలాంగ దేవా
శూలీ వి-స్ఫులింగ దీపా
పాలించన్ - బ్రభూ దయన్ రా

06. ప్రతిసీరా - మ/భ/గగ UUU – UII UU 8 అనుష్టుప్పు 49

ఆయత్త-మ్మౌ ప్రతిసీరన్
తీయంగాఁ - దీయని పాత్రల్
వేయున్గా - వేషము లెన్నో
చేయున్గా - చిత్రము లెన్నో

బావా నే - వంతల నుంటిన్
రావా నా - ప్రాణమె యంటిన్
నీవేగా - నేస్తము నాకున్
బ్రోవంగాఁ - బుణ్యము నీకున్

07. క్షమా - మ/ర/లగ UUU – <u>UIUIU</u> 8 అనుష్టుప్పు 81

మళ్లీ యీ - మానసమ్ములో
మల్లెల్ ఘు-మ్మంచుఁ బూయునా
మళ్లీ నీ - మందహాసముల్
తెల్లమ్మై - తేలి మ్రోఁగునా

ఈ వంతల్ - కృష్ణపక్షమా
దేవుండే - దీపవృక్షమా
కావంగాఁ - గల్పవృక్షమా
జీవమ్మా - చేత నక్షమా
(దీపవృక్షము=దీపస్తంభము, అక్షము=పాచిక)

08. పుష్ప - మ/త/లగ UUU – UU IIU 8 అనుష్టుప్పు 97

అందమ్మే - యా చంద్రికలా
అందమ్మే - యా పుష్పములా
అందమ్మే - యా గీతములా
అందమ్మే - యానందములా

వందించన్ - వాఁడుండెనుగా
నిందించన్ - నేనుంటినిగా
బందీగా - బాధల్ బడితిన్
బంధమ్ముల్ - బాపన్ వశమా

09. మాయాసారీ - న/య/మ IIIIU - UU UU 9 బృహతి 16

మిగిలిన వీ - మృద్భాండమ్ముల్
బుగులుకొనెన్ - మోహమ్మిందున్
రగులుకొనెన్ - ప్రాణజ్వాలల్
జగమగుఁగా - జాజ్వల్యమ్మై

మగుడుము నా - మాయాసారీ
అగణిత మీ - యానందమ్ముల్
సుగుణములే - శోభించెన్గా
దిగులిఁక నా - దిక్కున్ రాకే

10. ఉదరశ్రి (తార) - స/స/మ IIUII - UU UU 9 బృహతి 28

అవినీతిని - అంతం చేస్తా
నవలోకము - నాదే యంచున్
కవిరాయలు - కావ్యం రాసా
డవి యెక్కడ - హాహాహూహూ

గగన మ్మది - గంతుల్ వేయన్
నగులన్ గను - నా హృత్తారా
మగరాయని - మాయల్ లేవే
అగుపించని - యందమ్మే నా

11. కామారామ - జ/స/మ IUIII – UU UU 9 బృహతి 30

కవిత్వ మొక - కామారామ
మ్మవంగ నెట - నందమ్మేగా
కవిత్వ మొక - గంగాస్నాన
మ్మవంగ మది - నానందమ్మే

హరా యనఁగ - హాలాహాల
మ్మరిందముని - కాహ్వానమ్మా
హరీ యనఁగ - హాలాహాల
మ్మరిందముని - కాయుష్యమ్మా
(హాలాహాలము = విషము, అమృతము)

12. కర్మిష్ఠా (కర్పూర) - భ/స/మ UIIII - UU UU 9 బృహతి 31

ఆమని యది - యానందమ్మే
కామిని మది - కర్పూరమ్మే
కాముని గుడి - కానన్ రాదే
యామిని యిది - యాశ్చర్యమ్మే

రమ్య జగతి - రావాలంటే
కామ్య తరువు - కాయాలంటే
సౌమ్యముగను - సాగాలంటే
గమ్య మొకటి - కావాలోయీ

13. కలహ (ద్యుతి) - స/భ/మ IIUU - IIU UU 9 బృహతి 52

సుమమై రా - సుగ మీయంగా
హిమమై రా - హిత మీయంగా
ద్యుమణీ రా - ద్యుతు లీయంగా
రమణీ నా - ప్రణయాకారీ

కలువల్ చ-క్కని యిక్కన్నుల్
కలిముల్ స-త్కళలే కావా
వలపుల్ సం-బరమే కాదా
చెలువ మ్మా - చెలియే కాదా
(ఇక్కన్ను=కందోయి)

14. సుమాలినీ - జ/భ/మ IUIU – IIU UU 9 బృహతి 54

తెలుంగులోఁ - దియఁగా మాటల్
వెలుంగులోఁ - బ్రియమౌ యాటల్
కలుంగుఁగాఁ - గడు మోదమ్ముల్
జిలుంగుగాఁ - జెలి, రాత్రిళ్లే

అమాసలో - నల క్రొంజుక్కల్
ప్రమోదమే - రజనీ వేళల్
సుమమ్ములే - సుఖ గంధమ్ముల్
సుమాలినీ - శుభవాణీ రా

15. తుషార - స/ర/య IIUU - IUI UU 9 బృహతి 84

శ్రుతి లేదే - సుఖమ్ము లేదే
గతి లేదే - గమమ్ము లేదే
ప్రతి రోజున్ - శ్రమించుచుంటిన్
ప్రతికూల - ప్రఘాతమేనా

వెలుఁగేగా - విభాతమందున్
మెలఁగెన్గా - మృదుత్వ మెందున్
తొలగెన్గా - తుషార మెల్లన్
జిలుఁగయ్యెన్ - జెలంగు కాంతుల్

16. కళాధర - జ/ర/య IUIU - IUI UU 9 బృహతి 86

కళాధరా - కవిత్వమందున్
జ్వలించుఁగా - పదమ్ము లెందున్
వెలుంగులన్ - విచిత్ర రీతిన్
దెలుంగులోఁ - దియంగఁ దెల్పన్

నిదాఘమో - నిరంతరమ్మా
ముదమ్ము లా - మొగుడ్చు పూలా
సుధల్వలెన్ - సువృష్టి యెప్డో
వ్యథల్ భువిన్ - హరించు టెప్డో

17. సుందర - భ/ర/య UIIU - IUI UU 9 బృహతి 87

సుందరుఁడే - శుభమ్ము లిచ్చున్
సుందరికిన్ - సుఖమ్ము లిచ్చున్
సుందరమౌ - సుమమ్ము లిచ్చున్
వందలుగా - వరమ్ము లిచ్చున్

ఎక్కడనో - యెలుంగు పాడెన్
ఇక్కడ నా - యిరుల్ దొలంగెన్
చక్కఁగ నా - స్వరమ్ము లేచెన్
మక్కువతో - మనస్సు పూచెన్

18. భూత - త/స/య UUII – IUI UU    9 బృహతి 93

భూతమ్ములు - ముదమ్ములౌనా
ప్రేతమ్ములు - ప్రియమ్ములౌనా
ఘాతమ్ముల - గణించనౌనా
చేతమ్ములు - శిలాలయమ్ముల్

నీవేగద - నిరంతరమ్మో
భావమ్ముల - భవిష్య మెల్లన్
రావమ్ముల - రసార్ద్ర వాణీ
రావేలకొ - రమించ రాత్రిన్

19. సంబుద్ధి (సత్య) - స/త/య UUU – UII UU 9 బృహతి 100

చిఱుగాలీ - చెంతకు రావే
హరుసమ్మా - ఆమని తేవే
సరసన్ రా - సందెల కాంతీ
హరి వచ్చున్ - హర్షముతోడన్

ఇది సత్య - మ్మెప్పుడు నిన్నే
మదిలోనన్ - మక్కువఁ దల్తున్
నదివోలెన్ - నవ్వుచు రావా
ముదమీయన్ - బువ్వుల నావా

20. శంభరధారీ (ప్రియరాగము) - భ/త/య UIIU – UII UU 9 బృహతి 103

కన్నులతోఁ - గావ్యము వ్రాసెన్
దెన్నులకున్ - దీపము జూపెన్
వన్నెలతో - వల్లకి మీటెన్
వెన్నెలలోఁ - బ్రేమను జూపెన్

ఎక్కడనో - యీ ప్రియ రాగ
మ్మెక్కడనో - యీ నవ రావ
మ్మెక్కడనో - యీ శుభ గీత
మ్మెకడనో - యెవ్వరికోసం

21. నాయికా - త/జ/య UUII – UII UU    9 బృహతి 109

సాయంత్రము - చల్లని గాలుల్
ఛాయాపతి - సంద్రముఁ జేరెన్
నా యాశల - నాయిక నీవే
చేయిన్ జెయిఁ - జేర్చఁగ రావా

ఆకాశపు - టాశల చుక్కల్
రాకాశశి - రంగుల కాంతుల్
చీకాకుల - చీఁకటి యంచుల్
ఏకాకికి - నియ్యది చాలా

22. మకరలతా - మ/న/య UUU – IIII UU 9 బృహతి 121

కాదేదీ - కవిత కనర్హ
మ్మేద్రైనా - హృదయము తాకున్
ఖేదమ్మా - గృహమున రాకే
మోదమ్మా - పువులను తేవే

ఈరాత్రిన్ - హృదయమునందున్
పూరమ్మో - ముదముల వెల్గుల్
మారాణీ - మకరలతల్ నీ
మారుండే - మయిపయి వ్రాయున్

23. నిభాలితా (నీలిమ) - స/త/ర IIUU – <u>UIUIU</u> 9 బృహతి 164

హృదయమ్మా - యేడ్పు లేలకే
వ్యథ నీకున్ - వాడుకే గదా
మదిలోనన్ - మాయకుండునా
వదలంగన్ - వాని శక్యమా

నిను గంటిన్ - నింగి నీలిమన్
నిను గంటిన్ - నీటి నీలిమన్
నిను గంటిన్ - నీడ నీలిమన్
నిను గంటిన్ - నేను నా మదిన్

24. తూర్య - భ/త/ర UIIU – UIUIU 9 బృహతి 167

తోరణముల్ - తూర్యనాదముల్
వారణముల్ - వంద గుజ్జముల్
వారలనున్ - స్వాగతించఁగా
హారిహలుల్ - హర్షమొందుచున్
చేరిరి యా - చిత్రమౌ పురిన్

చిత్తములోఁ - జెల్వరాగముల్
మత్తిలితిన్ - మందవీచిలో
మెత్తని యా - మేను వెన్నెలే
ముత్తెములే - ముద్దులన్నియున్

25. రవోన్ముఖీ (నాక) - త/జ/ర UUII – <u>UIUIU</u> 9 బృహతి 173

బృందావని - ప్రేమ భూమియా
యందెప్పుడు - హర్ష ముండునా
బంధమ్ముల - వాఁడు పెంచునా
యందమ్ముల - నాత్మ నింపునా

నా దేశము - నందనమ్ముగా
నా దేశము - నాట్యభూమిగా
నా దేశము - నాదమూర్తిగా
నా దేశము - నాకు నాకమే

26. మాయావి - మ/స/స UUU - IIU IIU 9 బృహతి 217

కన్నీరా - కథ నీదయెనే
పన్నీరా - పఋగెత్తుచు రా
మున్నీరా - ముద మీయఁగ రా
వన్నెల్ రా - వలపుల్ గులుకన్

మాయావీ - మన సెక్కడరా
న్యాయమ్మా - నను వీడుటయున్
గాయమ్ముల్ - గడు గాఢమురా
రేయెల్లన్ - బ్రియ నీ స్మృతిరా

27. ఆకార - స/మ/భ IIUU - UU UII 9 బృహతి 388

వ్యథలేనా - వార్ధక్యమ్మున
కథలేనా - కష్టమ్మందున
పథమేదో - పాపమ్మందున
సుధయేనా - సొంపౌ మృత్యువు

నిను జూడన్ - నీలాకారము
కనులందున్ - గామాకారము
మనమందున్ - మాయాకారము
విను మాటల్ - ప్రేమాకారము

28. పయోజ - జ/మ/భ IUIU - UU UII 9 బృహతి 390

ప్రియా నినే - బిల్వన్ వచ్చితి
రయమ్ముగా - రావా మెచ్చుచు
నయమ్ముగా - నాకై పాడుము
పయోజ మీ - ప్రాణమ్మున్ గొను

వసంతమా - వాౘడెందుండెను
ప్రసునమా - వానిం జూచితె
అసీమ మీ - యాశాకాశము
వసించుౘగా - వాంఛా తారలు

29. నీలాస్య - భ/మ/భ UIIU – UU UII 9 బృహతి 391

కానఁగ నా - కార్మేఘమ్మును
నీ నయమౌ - నీలాస్య మ్మది
నా నయనా-నందమ్మై మను
శ్రీనిధిగాఁ - జేరన్ రా దరి

ప్రేమయు నీ - పేరేమన్నది
ప్రేమము నా - పేరే యంటిని
కామము నీ - కాసెంతన్నది
కామములో - ఖాతా యెందుకు?

30. ఆశాగీతి - త/య/భ UUII - UU UII 9 బృహతి 397

నా దేశము - నానా జాతులు

నా దేశము - నానా భాషలు

నా దేశము - నానా రీతులు

నా దేశము - నాకమ్మే యగు

ఆనందము - నాశాజ్యోతిగ

నానందము - నాశాగీతిగ

నానందము - నాశాస్ఫూర్తిగ

నానందము - నాశింతున్ ధర

31. వందారు (కరుణ) - మ/స/భ UUU – IIU UII 9 బృహతి 409

వందించన్ - బలు వందారువు
లందించన్ - హరి పాదమ్ముల
వందల్గా - వర పుష్పమ్ములఁ
జిందించెన్ - జిఱునవ్వుల్ హరి

ఇంతేనా - యిలపై జీవన
మింతేనా - యిదియా భావన
సుంతైనా - సుఖమే లేదయె
చింతల్ నా - చెలికాండ్రయ్యెరి

32. ఖర్పర - మ/భ/భ UUU – UII UII 9 బృహతి 433

అన్నయ్యన్ - హోలికుఁ డంటివి
వెన్నన్ నీ - వేలకొ తింటివి
కన్నెల్ నిన్ - ఖర్పరుఁ డంటిరి
కన్నయ్యా - కల్లలు వద్దుర

ఆనంద - మ్మమ్మను బిల్చుట
ఆనంద - మ్మా హరిఁ దల్చుట
ఆనంద - మ్మా జతిఁ బాడుట
ఆనంద-మ్మో నిను గాంచుట

33. అసుర - స/న/య/గ IIUII - IIU UU 10 పంక్తి 124

వికసించని - విరు లెన్నెన్నో
ప్రకటించని - వ్యథ లెన్నెన్నో
శకలమ్ములు - సరిగానౌనా
సకలమ్మది - శకలమ్మేనా

రసహీనపు - ప్రణయమ్మందున్
విసుగెత్తుట - విపరీతమ్మా
మసిబారిన - మమతాదీప-
మ్మసురన్ వెలుఁ - గగునా యెప్డున్

34. ప్రపంచ - జ/న/య/గ IUIII - IIU UU 10 పంక్తి 126

అపారమగు - హరుస మీ్మయన్
విపంచి నిటఁ - బ్రియమై మీటన్
గృపాకరిగ - కెల వీయన్ నా
ప్రపంచమున - వరమై రావా

ప్రభాతమున - బలు పుష్పమ్ముల్
విభున్ గొలువ - వికసించెన్గా
నభ మ్మలరె - నవరాగములన్
శుభమ్ము లిఁక - సుఖ మిచ్చున్గా

35. బిసప్రసూన - స/న/ర/గ IIUII - IUI UU 10 పంక్తి 188

వలపన్నది - ఫలించు నింకన్
తలపన్నది - తలిర్చు నింకన్
కలహంసల - కలస్వనమ్ముల్
లలి యందలి - రసార్ద్ర గీతుల్

నయగారపు - నయమ్ము చిందన్
ప్రియ రాగపు - విపంచి మీటన్
వెయిరేకుల - బిసప్రసూనా
రయ మిక్కడ - రమించ రావా

36. నరగా - న/య/స/గ IIIIU - UII UU 10 పంక్తి 208

నరగలతో - నాదము లెందున్
తురగలపై - తొందరపాటుల్
పరుగులతో - బంటులు వెళ్లన్
జెరలెనుగాఁ - జివ్వలు పోరుల్

చదివితి నీ - చక్కని లేఖన్
ముదమున నే - ముద్దిడుచుంటిన్
పదములతోఁ - బ్రక్కకు రా నన్
వదలకుమా - వంతలలోనన్

37. ఉదిత(మేఘవితాన, వితాన) - స/స/స/గ IIUII - UII UU 10 పంక్తి 220

కల గాంచెను - కాంచనసీతన్
తలబోసెను - దాచిన జ్ఞప్తిన్
విలపించిన - వేదన తీరున్
జలమెందుకొ - జారకనుండెన్

మృగముల్ జనె - మేఘవితాన
మ్మగుపించఁగ - నాకసమందున్
వగ దీరఁగ - వర్షము వచ్చున్
సుగ మిచ్చును - సొంపగు ధారల్

ఉదితమ్మయె - నుజ్జ్వల కాంతిన్
చదలందునఁ - జంద్రుఁడు సొంపై
వదలంగనుఁ - బాడియె నీకున్
ముదమీయఁగ - మోహన రావా

38. పలాశ - జ/స/స/గ IUIII - UII UU 10 పంక్తి 222

మనస్సు చిఱు - మర్కటమైతే
వనమ్ము నొక - పాదప మెక్కున్
స్వనమ్ములను - జక్కఁగఁ జేయున్
వినంగ నది - వింతగ నవ్వున్

వెలుంగు రవి - వేడిమి తగ్గెన్
పలాశముల - వన్నెలు మారెన్
విలాసముగ - వెళ్లిరి వీథిన్
జలిన్ జనులు - సాయపు వేళన్
(సాయము = సాయంకాలము)

39. శర్వరి (మాధురి) - భ/స/స/గ UIIII – UII UU    10 పంక్తి 223

మాధవునికి - మాధురి నేనే
శ్రీధరునికి - శ్రీయది నేనే
వేదమునకు - వేద్యము నేనే
నాదమునకు - నాభిని నేనే

అందములగు - నామని బాటల్
చందములగుఁ - జక్కని పాటల్
మందములగు - మానిని మాటల్
విందులె యగుఁ - బ్రేమల యూటల్

అంబరమున - నందపు రంగుల్
కంబమువలెఁ - గాంతుల పంక్తుల్
సంబరమున - సంధ్య రమించెన్
సంబరమున - శర్వరి వచ్చున్

40. బలధారీ (నెల౹త) - స/భ/స/గ   IIUU – IIII UU   10 పంక్తి 244

విధి వ్రాసెన్ - విఋగుడు లేదే
వ్యథ నిచ్చున్ - వలపుల నిచ్చున్
సుధ నిచ్చున్ - జరచుర గ్రుచ్చున్
కథ నిచ్చున్ - గల౹తల నిచ్చున్

అలవోలెన్ - హరుసము పొంగెన్
కలవోలెన్ - గవిత తొడంగెన్
బలధారీ - బల మియ రావా
నెల౹తన్ నే - నిను గన నుంటిన్

41. పాలచుక్క - న/య/జ/గ IIIIU - <u>UIUIU</u> 10 పంక్తి 336

కలమయె నా - కావ్యవాణిగా
వెలుఁగయె నా - వేదవాణిగా
గళమయె నా - గానవాణిగా
జెలువములన్ - జిందు వాణియే

అతులితమౌ - నంతరంగమే
ప్రతి నుడిలో - పాలచుక్కలే
యతులవి యా - యక్షగానమే
శ్రుతులకు నా - సోమపానమే

42. సహజా (ఏకరూప) - స/స/జ/గ IIUII - <u>UIUIU</u> 10 పంక్తి 348

విజనమ్మగు - ప్రేమశాలలో
రజనీకర - రత్నకాంతిలో
సృజనంగల - స్నిగ్ధమూర్తితో
నజరామర-మైన మోదమే

జలజాసను - చారుదేవికిన్
జలజాక్షుని - జాయ లక్ష్మికిన్
జలశీర్షుని - చామ గౌరికిన్
తలవంచెదఁ - దత్పరత్వమున్

43. ఫలినీ (అర్చన) - న/య/భ/గ IIIIU - UU IIU 10 పంక్తి 400

చలనములో - సౌందర్యములే
చెలువములోఁ - జిత్రాంగములే
నిలయములో - నిత్యార్చనలే
తలపులలో - ద్వైతాంశములే

నవ మెదియో - నాద మ్మెదియో
భవ మెదియో - భావ మ్మెదియో
కవితలలో - గాన మ్మెదియో
కవి యెవరో - కావ్య మ్మెదియో

44. మృగచపలా (సోమలతా, సురదయితా) - భ/త/న/గ UIIU - UII IIU   10 పంక్తి 487

రాసములో - రంగుల కలలే
హాసములో - హర్షపు టలలే
రోసములో - రూక్షపు శిలలే
నీసరిగా - నేలను నెవరే

ఇందుముఖీ - యిందిరవలె రా
సుందరమౌ - సోమలతగ రా
సింధువుగాఁ - జిందుచు దరి రా
తొందరగా - దోలల మురియన్

45. ఉద్యాన - స/స/త/ల  IIUII - UU UII  10 పంక్తి 796

హరనర్తన - హాహాకారము
మురిపించిన - మోహాకారము
వరకావ్యపు - భాండాగారము
సిరివెన్నెల - చిత్రాకారము

ఉదయ మ్మొక - యుత్సాహమ్మగు
హృదయ మ్మొక - హిందోళమ్మగు
ముద మన్నది - పుష్పోద్యానము
వ్యథ యన్నది - బాష్పస్రావము

46. సిత - త/న/త/ల UUII - IIU UII 10 పంక్తి 829

కాలమ్మది - కలమై యుండును
లీలల్ బలు - లిఖిత మ్మయ్యెను
జాలమ్ముల - చలన మ్మన్నిటిఁ
గాలమ్మది - కథగా వ్రాసెను

హారమ్ముల - హరి నే వేతును
క్షీరమ్మును - సితతో నిత్తును
గారమ్మునఁ - గథ నే చెప్పెద
రారా కన - రమణీయమ్ముగ

47. స్నేహ - భ/ర/జ/ల UIIU - IUI UII 10 పంక్తి 855

నీతుల నా - నియంత వ్రాసెను
గోతుల నా - గులాము త్రవ్వెను
యాతనలే - యయెన్ బ్రజాళికి
వేతనమో - విషాద బాష్పము

స్నేహములే - నిరంతరమ్మగు
వాహిను లీ - వసుంధరాతలి
దాహముతోఁ - దపించ నేలకొ
వాహినిలో - వనమ్ము లుండఁగ

48. సుశీలా - త/స/జ/ల UUII - IUI UII 10 పంక్తి 861

నా యాశలు - నశించుచుండఁగ
నా యన్నియు - ననున్ దహించఁగ
ప్రోయించకు - ముదాన వేణువు
వాయించకు - పదాల హాయిగ

చిత్తమ్మున - శివమ్ము పూయఁగ
నెత్తావులు - నిరంతరమ్మయె
ముత్తెమ్ములు - ముదంపు చుక్కలు
విత్తమ్ములు - విచిత్ర వాక్కులు

49. తారిణి - స/త/జ/ల   IIUU - UII UII   10 పంక్తి 868

తరి నీవే - తారిణి నీవని

దరి నీవే - ధారిణి నీవని

హరి నీవే - హారిణి నీవని

పరమాత్మన్ - పార్వతిఁ గొల్తును

కలకత్తా - కాళిని జూచిన

జెలికెత్తెన్ - జెన్నయి పంపెను

పులకించన్ - ముంబయి చేరఁగఁ

బలికించన్ - భామయు లేదట

50. ఛాయ - జ/త/జ/ల IUIU - UII UII 10 పంక్తి 870

చరిత్రయో - సమ్మోల పట్టిక
చరిత్రయో - చావుల వాటిక
చరిత్రయో - ఛాయల నాటిక
చరిత్ర పా-షాణపు పేటిక

గతంపు రా-కాసియుఁ జచ్చెను
గతంపు టా-కారము భూతము
గతమ్ము దుః-ఖమ్ముల పండుగ
గతమ్ములో - గమ్యము లుండవు

51. భావుక - భ/త/జ/ల UIIU - UII UII 10 పంక్తి 871

గంధముతో - గాలిని పీల్చుట
సింధువుపై - జిత్తము దేల్చుచు
ఛందములోఁ - జక్కని గీతము
లందముగా - నల్లుట ప్రీతము

పూవులతో - పూజలఁ జేసెద
భావుకతన్ - బాటలఁ బాడెద
దేవునికిన్ - దీనత వేడెద
జీవన రా-జీవము నిచ్చెద

52. మృణ్మ్మాల - త/జ/జ/ల UUII - UII UII 10 పంక్తి 877

మృణ్మ్మాలము - మిథ్యల జీవము
సన్మానము - స్వాగత మేలర
కన్మాయఁగఁ - గాలము వచ్చును
కన్మాసిన - కాయము ప్రేతము

ఆ జన్మయు - నాదియు కాదు మ-
ఱో జన్మయు - నుండదు నిక్కము
ఈ జన్మయు - నిప్పుడు నిత్యము
ఈ జన్మను - హృద్య మొనర్తును

53. హసన - మ/న/జ/ల UUU - IIII UII 10 పంక్తి 889

పుష్పమ్మో - పులకల నిచ్చును
పుష్పమ్మో - మోదము దెచ్చును
బాష్పమ్మో - బరువును మోయును
బాష్పమ్మో - వగపును గార్చును

కావాలోయ్ - కలలకు నాకము
రావాలోయ్ - రసమయ లోకము
తేవాలోయ్ - తెలుఁగుకు దీపము
లీవాలోయ్ - సృజనకు రూపము

54. తర్ష - త/స/భ/ల UUII – IUUIII 10 పంక్తి 925

వర్షమ్మున - వసంతమ్ములగు
హర్షమ్మున - కనంతాంబరము
తర్షమ్మున - దహించంగ మహి
వర్షమ్ములు - వరమ్మై కురియు

మేఘమ్ములు - మృగేంద్రారివలె
మేఘమ్ములు - మృదంగధ్వనుల
మేఘమ్ముల - మెఋంగుల్ మిసల
మోఘమ్మగు - భువిన్ వానయయె

55. ధ్వాంత - మ/భ/న/ల UUU - UII IIII 10 పంక్తి 1009

ఇంతేనా - యీ జగ మనునది
ఇంతేనా - సృష్టియు ప్రళయము
ఇంతేనా - యీశుని యభిరుచి
ఇంతేనా - యియ్యది చివటికి

శాంతీ సు-స్వాగతమును గొను
ధ్వాంతమ్మా - తప్పక తొలగుము
కాంతీ రా - కౌముదీ వెలుఁగుల
శాంతీ రా - చప్పున ధరణికి

56. రసమయ - భ/న/న/గగ UIIII - IIII UU 11 త్రిష్టుప్పు 511

కావలె నిటఁ - గవితల బుక్కుల్

రావలె నిట - రసమయ వాక్కుల్

దీవెన లిటఁ - దెలుఁగునఁ బల్కుల్

భావనములు - స్వరముల కుల్కుల్

కామపురము - కళలకు నిల్లా

సోమనగరి - సొగసుల జల్లా

ప్రేమవనము - విరులకు వీడా

నా మగఁడొక - నగవుల ఱేఁడా

57. భద్రికా (సుభద్రికా, ప్రసభ, అపరవక్త్రా) - న/న/ర/లగ IIIIII - <u>UIUIU</u> 14 త్రిష్టుప్పు 704

వెలుఁగెఱుఁగని - వెన్కదారిలో
పలుకెఱుఁగని - పాంథు నొక్కనిన్
చెలికానిగఁ - జేసికొంటి నేన్
దెలవారని - దీర్ఘ రాత్రిలో

మరుసంజల - మాయ హాయియే
యెఱ రంగుల - హేల జ్వాలయే
యిరు లిచ్చుఁగ - నింక మోదముల్
పెరుఁగున్ గద - ప్రేమ నాదముల్

58. భవ - జ/న/జ/లగ IUIII - IIU IIU 11 త్రిష్టుప్పు 894

అమాస యయె - నకటా బ్రదుకే
రమించ శశి - రజనిన్ గన(డే
హిమమ్ము వలె - హృదయ మ్మయెనా
అమూల్య మది - యనల మ్మయెనా

ఉమాపతిని - నొగి గొల్చుచు నా
రమాపతిని - రహి గొల్చుచు సం-
భ్రమించుచును - భవసాగరమున్
గమించుటయె - కడు భవ్యముగా

59. సుమ - న/జ/భ/లగ IIIIU - IUI IIU 11 త్రిష్టుప్పు 944

సుమలతపై - శుకమ్ము లెల సం-
భ్రమములతో - రమించె వనిలో
శ్రమ విడఁగా - సమీర మలలై
కమలములన్ - గదల్చె సరసిన్

చెరువులలో - సిరాయె కనఁగా
కరువగునా - కలమ్ము నెఱయే
పరువులిడన్ - బదమ్ము వడిగా
బరువులగున్ - భరించఁ గవితల్

60. సరాగ - స/న/భ/లగ IIUII - IUI IIU 11 త్రిష్టుప్పు 956

స్వరమండలి - సరాగ మవఁగన్
వరగానము - వరమ్ములగుఁగా
విరబూసిన - విధమ్మయెఁ జెవుల్
ధర నాకగుఁ - దపఃఫలముగా

పడిలేచెను - బదమ్ము లిడుచున్
బుడుతం డతి - ముదమ్ముపడుచున్
తడవేలకొ - తరించి కన నీ
పుడమిన్ మఱి - ముదమ్ము గలదే

61. మధు - జ/స/న/లగ  IUIII - UII IIU  11 త్రిష్టుప్పు 990

మథించఁగను - మానస సరసిన్
సుధల్ గలుఁగు - సోముఁడు వెలుఁగున్
వ్యథల్ దొలఁగు - యౌవన మెపుడున్
నిధుల్ వెలయు - నిర్మల జగతిన్

తెలుంగు నుడి - తీయని మధువా
తెలుంగు మిస - తెల్లని విరియా
తెలుంగు బడి - దేవుని గుడియా
తెలుంగు కళ - దేవికి నగవా

62. అభిహితా (భరణి, ముఖచపలా) - త/న/న/లగ UUII - IIII IIU 11 త్రిష్టుప్పు 1021

ఆనందపు - టవధులఁ గనవా
గానమ్ముల - గమకము వినవా
నీ నవ్వుల - నెలవెలుఁగున నా
మేనెల్లయు - మిలమిల నయెఁగా

ఆ పాములు - నగఁపడెఁ గసితోఁ
బాపమ్ముల - భరణిని దెరువన్
నాపై నవి - నటనము సలుపన్
గాపాడఁగఁ - గన రెవ రెదుటన్

63. ఖచర - స/న/య/లల IIUII - IIU UII 11 త్రిష్టుప్పు 1660

చిగురించిన - సిరులే పువ్వులు
మొగమందున - ముదమే నవ్వులు
వగపెందుకు - వరమై వచ్చును
సిగలో విరి - చెలువున్ మెచ్చును

ఇసుకయ్యెఁగ - నిట స్రోతస్సులు
వసివాడెను - వర వృక్షమ్ములు
విసుగయ్యెను - విలపించెన్ హృది
కసి యెందుకు - ఖచరా మాపయి

64. కాంచన - భ/న/య/లల UIIII - IIU UII 11 త్రిష్టుప్పు 1663

కొందఱి కిల - కొలువై యేలుట
కొందఱి కిల - కొలువున్ బొనిస
కొందఱి కిల - కులమే శాపము
కొందఱి కిల - కుములన్ వ్రాతయొ

మంచు విరులు - మణులై పూచెను
కాంచన రవి - కళలన్ దోచెను
చంచలముగ - జలముల్ బారఁగ
కాంచ నుషయు - కవితాకారము

65. విశాఖ - స/న/ర/లల IIUII - IUI UII 11 త్రిష్టుప్పు 1724

విడి చెట్టుల - విషాద రీతుల
పడె నేలకుఁ - బసిండి యాకులు
తడి చిన్కులు - ధరిత్రి రాలఁగ
విడిగా మనె - విశాఖ మద్రులు
(అద్రి=చెట్టు)

దరి చేరదు - తమస్సు నన్నిఁక
నురమందున - నుషస్సు వెల్గెను
స్మరణమ్మున - మనస్సు నిండెను
హరిచింతన - యశస్సు చాలిఁక

66. హరీంద్ర - జ/న/ర/లల IUIII - IUI UII 11 త్రిష్టుప్పు 1726

సుమమ్ములను - సుఖమ్ము నీవవ
హిమమ్ములను - హితమ్ము నీవవ
ప్రమోదమను - పదమ్ము నీవవ
ప్రమాదమను - పదమ్ము నేనుగ

హరీంద్రములు - హరించె నిప్పుడు
కరీంద్రములు - కనంగ రావయె
తరూచయము - ధరిత్రిఁ గానవు
అరణ్యముల - కధోగతుల్ గద

67. సితార - భ/న/ర/లల UIIII - IUI UII 11 త్రిష్టుప్పు 1727

మానవ వధ - మహిన్ జరిత్రము
కాన౯గ నది - కరాళ కావ్యము
మానవ కథ - మహా భవిష్యము
కాన౯గ నది - కవిత్వ తత్వము

జీవన మొక - సితారు వాద్యము
భావన మది - వసంత రాగము
పావన మగు౯ - బదమ్ము పాడ౯గ
దేవత ప్రతి - దినమ్ము నాడ౯గ

68. మరుమల్లె - స/భ/స/లల   IIUU - IIII UII    11 త్రిష్టుప్పు 1780

విను నాన్నా - ప్రియముగ నాడుము
నిను నాన్నా - నిముసము వీడను
ననవోలెన్ - నగుచును బల్కుము
కను విచ్చన్ - గమనము దెల్పుము

చిఱునవ్వే - సిరులను జేర్చును
మరుమల్లెల్ - మమతలఁ బెంచును
విరిమాలల్ - బ్రియమగు కాన్కలు
నెరవేరున్ - నిను గను గోర్కెలు

69. మకరాంక - స/స/స/లల  IIUII - UII UII  11 త్రిష్టుప్పు 11756

నను మెచ్చెను - నచ్చిన వాఁడట
కను గీటెను - గాతర మొందుచు
ననుమోదము - నందఁగ వేఁచెను
వెనువెంటనె - బ్రేమను జెప్పను

పలికించెను - బౌర్ణమి యందము
పులకించెను - బువ్వుగ డెందము
వెలిగింతును - బ్రీతిగ దీపము
తిలకించఁగఁ - దీయఁగ వానిని

70. విలాసినీ - జ/న/త/లల IUIII – <u>IUUIII</u> 11 త్రిష్టుప్పు 1854

విలక్షణపు - విచిత్రాంశములు
విలాసినుల - విషాదాంకములు
కళంకిణుల - కథాపాత్రములు
జ్వలించు పలు - చరిత్రాంశములు

కళామయుల - కళాపోషకుల
కళాధరుల - కళారాధకుల
విలాపముల - వినన్ మానసము
విలోలమయె విచారమ్ముగను

71. వలపుదీపము - స/భ/జ/లల IIUU – IIIUIII 11 త్రిష్టుప్పు 1908

కవనమ్ముల్ - గలల రూపములు
భవనమ్ముల్ - వలపు దీపములు
శ్రవణమ్ముల్ - స్వరపు చాపములు
రవణమ్ముల్ - రస విలేపములు

గత మెల్లన్ - గడచి పోయె నిఁక
జితులెల్లన్ - జెలఁగి యారె నిఁక
స్మృతులెల్లన్ - శిలగ మారె నిఁక
మృతి యెప్డో - మృదువుగాఁ బిలుచు

72. శబల - త/న/భ/లల UUII- IIU IIII 11 త్రిష్టుప్పు 1981

సాయంత్రము - స్వరరాగపు ఝరి
సాయంత్రము - చలనమ్ముల ముఱి
సాయంత్రము - సరసమ్ముల విరి
సాయంత్రము - శబలమ్ముల సిరి

ఆనందపు - టలపై మురిసెద
గానమ్ముల - గతిలో నడచెద
నీనామము - నెనరున్ బిలిచెద
నీ నాఁడిఁక - హృది నీ కొసఁగెద

73. సుశీల - జ/న/న/భ IUIII - IIII UII 12 జగతి 3582

ప్రశాంతమగు - రజనికి నందము
నిశావలయ - నిపతిత కౌముది
వశీకృతము - వలపుల మంత్రము
సుశీలమగు - సుమధుర గానము

కవిత్వమగుఁ - గనులకు బాటలు
కవిత్వమగుఁ - గలలకు నూటలు
కవిత్వమగు - ఘనమగు మాటలు
కవిత్వమగుఁ - గళలకుఁ దోటలు

74. పతంగ - జ/న/జ/న IUIII - IIU IIII 12 జగతి 3966

పతంగములు - పలు యాకసమున
వితానముగ - వెలసెన్ వెలుఁగున
శ్రుతమ్ము పలు - రుతముల్ జెవులన్
నితాంతమగు - నిధియే ముదములు

అకారణపు - టతి మానుషమగు
వికారముల - విలయ మ్మిల యవ
పుకారులకు - భువిలో కొఱఁతయె
మెకమ్ములయి - మెదలన్ జనములు

75. విశేష - జ/న/భ/న IUIII - IUI IIII 12 జగతి 4030

సరస్వతిని - స్మరింతు, బలు పద
సరోజముల - సరమ్ము నునుతును
విరాజితము - విపంచి పలుకులు
వరేణ్య మగు - వరమ్ము చదువులు

విధాత కొక - విశేషమగు లిపి
యదేమి యని - యసాధ్య మరయఁగ
వ్యథల్ వసుధ - నయెన్గ బ్రదుకులు
సుధారసము - సుషుప్తియయెఁ గద

76. వికసిత (ఇరులు) - స/భ/న/న   IIUU - IIII IIII   12 జగతి 4084

వరవీణన్ - బదములఁ బలుకుము
సరసమ్మై - స్వరముల నుడువుము
మురిపెమ్ముల్ - ముదమునఁ గలుఁగఁగ
విరులెల్లన్ - వికసితమవ వని

నరహంతల్ - నగవుల నలరిరి
ధరపైనన్ - దయ విడి మసలిరి
తెరువెందున్ - దెఱువకఁ దునిమిరి
యిరులయ్యెన్ - ఋతువులు యుగములు

77. అనుపమ - జ/భ/న/న IUIU - IIII IIII 12 జగతి 4086

నవమ్ముగా - నభమున గనఁబడు
దివాకరా - దినముల కొడయఁడ
భువిన్ సదా - ముదముల నొసఁగర
రవీ నినున్ - గవులను దలఁతురు

అనంత మీ - యనుపమ జగతియు
ననంత మీ - యతులిత సృజనయు
ననంత మీ - యసదృశ ప్రకృతియు
ననంత మీ - యవిదిత నవతయు

78. అకహరి - న/న/న/న/లల IIIIII - IIII IIII 14 శక్వరి 16384

కలమున కొక - కలయును గలిగెను
గలగలమని - గళమును దెఱచెను
మిలమిలమని - మెఱసెను లిపియును
తెలుఁగున నొక - దివియయు వెలిగెను

కలయను నొక - కమలము విరిసెను
పలు దళముల - పయిడియు మెఱసెను
శిలవలె నొక - చెలువయు మెదలెను
కలువలవలె - కనుగవ దెఱచెను